


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,10 జులై 2025

8 పేజీలు


## మెగా పీటీఎం కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రి పాల్గొని

# విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, మేజర్‌న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 10నజిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు,ఎయిడెడ్ యాజమాన్యాలోని పాఠశాలలో, జూనియర్ కళాశాలు,సాంకేతిక విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న మెగా తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం, ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, జాతీయ జూనియర్ ఉమెన్ హాకీ ఛాంపియన్‌షిప్ (అండర్-19)కు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం నుంచి చేస్తున్న ఏర్పాట్ల వివరాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పాత్రికేయులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని 1260 ప్రభుత్వ, 596 ప్రైవేటు, 20 ఎయిడెడ్ వెరసి 1876 పాఠశాలల్లో 2,78,932 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. అదేవిధంగా 141 ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలు, సాంకేతిక విద్య సంస్థల్లో 45,344 మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరందరి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ఉత్సవ స్థాయిలో నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు, పేరెంట్ టీచర్ అసోసియేషన్లు, ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాలను నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, మండల అధికారులు విద్యాశాఖ అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. మెగా పీటీఎం నిర్వహణ నిమిత్తం కాకినాడ కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని 9వ తేదీ నాటికే అన్ని సన్నాహక ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మెగా పీటీఎం 2.0 కార్యక్రమం సంబంధించి ఇప్పటికే జిల్లావ్యాప్తంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఆహ్వానాలు అందించారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి యొక్క విద్యా, వికాస ప్రగతితో పాటు ఆరోగ్యం పరిస్థితిని తల్లిదండ్రులకు వివరించడం

- తరువాయి 2లో..



## కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు

### - సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కొండబాబు

**కాకినాడ,మేజర్‌న్యూస్** : కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు విరుజిల్లుతున్నాయని, వైసీపీ నాయకులు ఎన్ని కుతంత్రాలు వేసినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక 5, 22 డివిజన్ నందు ఇంటింటా ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొండబాబు మాట్లాడుతూరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమానం ప్రాధాన్యం ఇస్తూ పాలన సాగించడం జరుగుతుందని, కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ

- తరువాయి 2లో..

## భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

### - అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనకు అధికారులంతా సమన్వయంతో ఉండి కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. బుధవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామంలో జరుగుతున్న పనులను ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో జరుగుతున్న పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ చేయాలని అలాగే వచ్చిన భక్తులు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తూ చూసుకోవాలని అధికారులకు సూచించారు. లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తాసిల్దార్ టి.రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట రామన్, కూటమి నాయకులు ముదునూరి వెంకట్ రాజు, రామ్ బద్రిరాజు, కాయల జగన్నాథం తదితరులు ఉన్నారు.



## మెగా మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన కాకినాడ జిల్లా ఎస్పీ

**కాకినాడ,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో గల పోలీస్ కన్వెన్షన్ హాల్ నందు పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించు మెగా మెడికల్ క్యాంప్‌ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపు కాకినాడ మెడికవర్ హాస్పిటల్ లాబ్స్, డాక్టర్స్ ద్వారా పోలీస్ మరియు సిబ్బందికి గుండె, కిడ్నీ, లివర్, బీపీ, షుగర్ మరియు అనేక రకాల వ్యాధులకు సంబంధించిన సుమారు 20 రకాలు వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుంది. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, బందోబస్తులు & విధులను అవిశ్రాంతంగా

- తరువాయి 2లో..

## ఐటీ సర్వీసెస్‌లో చేయాలని ఎన్ఆర్ఐ చిక్కాల విద్యాసాగర్ ముందుకు వచ్చారు

### - కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం,మేజర్‌న్యూస్** : మనకోసం మనం మన మాతృభూమికి సేవ చేయాలని సేవా దృక్పథంతో స్థానికంగా సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఐటి సర్వీసెస్ మరియు శిక్షణ అకాడమీ ఏర్పాటు చేసి మూడు సం వత్సరాలు కాలవ్యవధిలో 1000మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు (ఫ్లెక్సీ వ్యాన్) యూఎస్ఏ సిఐఓ చిక్కాల విద్యాసాగర్ (ఎన్ఆర్ఐ) ముందుకు వచ్చారని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్ల డించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు సిఐఓ చిక్కాల విద్యాసాగర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి, పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు శివరాం ప్రసాద్ లతో సమావేశమై సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఐటీ సర్వీసెస్ అండ్ ట్రైనింగ్ అకాడమీ

- తరువాయి 2లో..

# జిల్లా రెడ్ క్రాస్‌కు అవార్డుల పంట

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమమైన రెడ్ క్రాస్ జిల్లా శాఖగా ప్రసిద్ధి చెందిన కాకినాడ రెడ్ క్రాస్ మరోసారి తన సత్తా చాటుకుంది. బుధవారం విజయవాడలో జరిగిన రెడ్ క్రాస్ రాష్ట్ర సర్వ సభ్య సమావేశము, పురస్కారాల బహుకరణ కార్యక్రమములో సంస్థ అధ్యక్షులు, గవర్నర్ అబ్దుల్ నజీర్ 2021-22, 2022-23, 2023-24 సం౹౹లకు చెందిన రాష్ట్ర స్థాయి పురస్కారాలను అందచేశారు.




ఆయా సంవత్సరాలకి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ జిల్లా శాఖగా మొదటి స్థానాన్ని గెలుచుకోగా 2021-22 సంవత్సర పురస్కారాన్ని జిల్లా చైర్మన్ వై.డి.రామారావు, 2022-23 సంవత్సర పురస్కారాన్ని వైస్ చైర్మన్ డా.సుగుణ,2023-24సంవత్సర పురస్కారాన్ని కోశాధికారి ఎన్.వి.వి.ఆర్.కె.ప్రసాద్ బాబు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. రెడ్ క్రాస్ కు అత్యధిక విరాళాలు అందించడంలో సహకరించిన ఓఎన్జీసీ ఈడీ అనుపమ్ సక్సేనా, ప్రతినిధి షాదాబ్ అన్వర్, కాకినాడ సీపోర్ట్స్ ప్రతినిధులు మొహ్మద్ ఖాసీం, మొహ్మద్ కరీమ్, సాయిరామ ఫ్రోజెన్ ఫుడ్స్ అధినేత ఎల్.సత్యనారాయణ, ఫిలిం డైరెక్టర్ బి.సుకుమార్ తరపున బి.అశోక్ మరియు సభ్యత్వ నమోదులో సహకరించిన అప్పటి జిల్లా పరిషత్ సీఈవో ఇప్పుడు గృహ నిర్మాణ శాఖ పిడి ఎన్.వి.వి.సత్యనారాయణ, సంస్థ కార్యదర్శి కె.శివ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎస్వీఎం, చంద్ర శేఖర్ గవర్నర్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు.

ఈ సందర్భముగా 2017-18లో అత్యుత్తమ జిల్లా శాఖలకు పురస్కారం ప్రారంభించినప్పటి నుండి వరుసగా కాకినాడ జిల్లా శాఖ రాష్ట్రంలో అగ్రగామిగా మొత్తం ఏడు సార్లు పురస్కారం పొందడం గర్వ కారణమని రాష్ట్ర శాఖ అధ్యక్షులు మరియు గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మరియు రెడ్ క్రాస్ కాకినాడ జిల్లా శాఖ అధ్యక్షులు మరియు కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, చైర్మన్ వై.డి.రామారావు మరియు కార్యవర్గ సభ్యులను అభినందించారు. తదుపరి రాష్ట్ర సర్వ సభ్య సమావేశంలో రాష్ట్ర చైర్మన్ వై.డి. రామారావు రాష్ట్రంలో జరుగుతున్న రెడ్ క్రాస్ సేవాకార్యక్రమాలు గురించి సవివరంగా తెలియచేసారు.

# సార్వత్రిక సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల ర్యాలీ

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** జులై 9 దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పిఠాపురంలో సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలు ర్యాలీ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటి జిల్లా అధ్యక్షులు డిఎస్ బాబ్జి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్టులు తీసుకొచ్చి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని, 10 గంటల విధానాన్ని తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. భారతదేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు జీతాలు పెంచుకోవాలంటే పార్లమెంట్‌లోను అసెంబ్లీలోను బిల్లు ఆమోదించుకొని నెలకు రూ. రెండు లక్షల 50 వేలు నెలకు జీతం తీసుకుంటున్నారని, కానీ పబ్లిక్ సెక్టార్, ప్రైవేట్ సెక్టార్ లలో పనిచేసే వారికి రోజుకి రూ. 178 రూపాయల వేతనం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం చాలా సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ... పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తూ... శ్రామికులు శ్రమను పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు ధారపోసే నిర్ణయాలను మార్చుకోకపోతే ప్రజలు తీవ్రమైన గుణపాఠం తెలియజేస్తారని హెచ్చరించారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చిన 13 నెలల వ్యవధిలో విద్యుత్ ఛార్జీలు పెంచుకుంటూ పోతుందని, ఈ స్మార్ట్ మీటర్లు తయారీ భారం సైతం ప్రజలపై పడుతుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని, భవనిర్మాణ కార్మికులకు దళపతి బోర్డు పునరుద్ధరణ చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిక్షా కార్మికులకు మోటారు సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య సంస్థలో పనిచేస్తున్న వారికి సంవత్సరానికి కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై భవిష్యత్తులో తీవ్రమైన పోరాటాలు చేయవలసిన పరిస్థితి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో... సిఐటియు కార్యదర్శి కే చిన్న, విజయ శాంత, వెంకటలక్ష్మి, ఆర్ బేబీ, పద్మావతి, రమాదేవి, వీరబాబు, కోనేటి రాజు, కే. నాగేశ్వరరావు,వొమ్ముగోవిందు, పి.వీరబాబు సూరిబాబు, తాతాజీ, చిరంజీవి మోహనాచార్యులు సత్తిబాబు మణి, నాగు, పి.సత్యనారాయణ, చిన్న బుల్లి మణికంత తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేపై జిల్లాస్థాయి సమావేశం

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** రాజమండ్రి ఆర్డీవో కార్యాలయంలో రీ సర్వే పనుల పురోగతిపై బుధవారం సాయంత్రం డివిజన్ స్థాయి తహశీల్దార్లు, సర్వే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్,జిల్లా సర్వేశాఖ సహాయ సంచాలకులు బి.లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.



ఈసందర్భంగా ఆర్డీవో కృష్ణ నాయక్, ఏ డి సర్వే లక్ష్మీ నారాయణ లు మాట్లాడుతూ, నవంబర్ చివరి నాటికి ప్రభుత్వ భూములు, గ్రామ సరిహద్దుల నిర్ధారణకు సంబంధించిన రీ సర్వే పనులు పూర్తిచేయాలన్నారు. జూలై నెలాఖరులోగా 16 పైలట్ గ్రామాలకు సంబంధించి 13 నోటిఫికేషన్‌లు జారీ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ కమిషనర్ ప్రతి రోజూ ప్రగతి పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను 100 శాతం పరిష్కరించాలి, జాయింట్ ఎల్‌పీఎమ్ అభ్యర్థనల విషయంలో పరిష్కారం కల్పించి, వాటిని ఆన్‌లైన్‌లో అనుసంధానించాలన్నారు. విస్తీర్ణంలో తేడాలు ఉన్న అర్జీలను ప్రాధాన్యతగా పరిగణించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే మోహన్ రావు, డివిజన్ స్థాయి తహశీల్దార్లు, ఆర్ఎస్‌డీటీలు పాల్గొన్నారు.

# కూటమి పాలనతో పేదల బతుకుల్లో వెలుగులు

మొదటిపేజి తరువాయి

వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు దేవు జయలక్ష్మి, పిల్లలక్ష్మి ప్రసన్న, వీరంరెడ్డి వెంకట్ లక్ష్మి శ్రీనివాస్, తాడి శ్రీను, బత్తుల భవాని, ఆకేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ సర్వీసెస్‌లో చేయాలని ఎన్ఆర్ఐ చిక్కాల విద్యాసాగర్ ముందుకు వచ్చారు

మొదటిపేజి తరువాయి

ఏర్పాటు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ అకాడమీ సిఐఓ చిక్కాల విద్యాసాగర్ సుమారు రూ.35 కోట్ల అంచనా వ్యయంతో 1000 మందికి సాఫ్ట్వేర్‌లో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఇంటర్న్‌షిప్, శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పనకు మూడు సంవత్సరాలు కాలపరిధిలో కృషి చేస్తామని తెలిపారన్నారు. స్థానిక నివాసి అయి సాఫ్ట్వేర్ పార్ట్ (ఏజెన్టిక్ సిటీ) ఉద్యోగాలు కల్పన మరియు డ్రైవింగ్ రీజినల్ వృద్ధి (ఫ్లెక్సీ వ్యాన్) సిఐఓ చిక్కాల విద్యాసాగర్ మాతృ భూమికి సేవ చేయాలనే సంకల్పంతో మనకోసం మనం పేరిట ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. ఈ యొక్క సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ శిక్షణ అకాడమీ ఏర్పాటుకు జిల్లాలో సుమారుగా ఐదు ఎకరాలు విస్తీర్ణం గల భూములు సేకరించాల్సి వుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. స్థల సేకరణకు అన్ని విధాలుగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ విద్యాసాగర్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపియల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ చిక్కాల శ్రీనివాసరావు, అకాడమీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా రంపచోడవరంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు సభలు, ర్యాలీలు నిర్వహించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.స్థానిక మార్క్స్ ఎంగిల్స్ భవన్‌లో సభ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పల్లాల లచ్చిరెడ్డి, జిల్లా పిఓడబ్ల్యు కార్యదర్శి అనసూయ, మాజీ ఏఐకేఎంఎస్ నాయకులు గోవిందు, బచ్చన్నదొర పాల్గొన్నారు.

# మెగా పీటీఎం కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రి పాల్గొని విజయవంతం చేయాలి

మొదటిపేజి తరువాయి

జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాముఖ్యంగా పచ్చదనం, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఏక్ పేడ్ మా కేం నామ్ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తమ తల్లికి గుర్తుగా ఒక మొక్కను నాటి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. మెగా పీటీఎం కార్యక్రమం వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

**ఆగస్టు 3 నుంచి 20వ తేదీ వరకు కాకినాడలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ**

విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఆగస్టు 3 నుంచి 20వ తేదీ వరకు కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు గల 13 జిల్లాలతో పాటు యానంకు చెందిన దాదాపు 22 వేల మంది అభ్యర్థులు ఈ రిక్రూట్మెంట్ కు దరఖాస్తు చేసుకున్నారని, ఆన్ లైన్ స్క్రీనింగ్ తర్వాత వీరిలో సుమారుగా 15 వేల మంది కాకినాడలో నిర్వహించే ఆర్మీ ర్యాలీకి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ ర్యాలీ నిర్వహణలో 145 మంది ఆర్మీ అధికారులు సిబ్బంది పాల్గొంటారని ఆర్మీ ర్యాలీకి అవసరమని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం వివిధ శాఖలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆర్మీ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, షామ్యానాలు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు.

**కాకినాడలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు**

ఆగస్టు ఒకటి నుంచి 12వ తేదీ వరకు కాకినాడలో జరిగే జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీల నిర్వహణలో జిల్లా అధికార యంత్రాంగానికి తగిన తోడ్పాటును అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, దాతలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ షిప్ పోటీలు కాకినాడ స్పోర్ట్స్ అథారిటీ మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లో జరగనున్నదన్నారు. ఇటీవల కాకినాడ జిల్లాలో స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఆస్ట్రోటర్ఫ్ పై విజయవంతంగా నిర్వహించిన జాతీయ సివిల్ సర్వీసెస్ హాకీ ఛాంపియన్షిప్ పోటీలతో కాకినాడ హాకీ క్రీడకు ముఖ్య కేంద్రంగా మారిందన్నారు. అదే తరహాలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఛాంపియన్షిప్ పోటీలలో దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి సుమారుగా 500 మంది క్రీడాకారులు, 200 మంది సహాయక సిబ్బంది హాజరుకానున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ పోటీల నిర్వాణకు అవసరమైన ఏర్పాట్లను రెవిన్యూ, క్రీడాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, మున్సిపల్ కార్పొరేషన్, ఆర్ అండ్ బి ఇతర శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

ఆర్మీ ర్యాలీ,హాకీ టోర్నమెంట్‌లను జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు,అభ్యర్థులు,క్రీడాకారులకు అల్పాహారం భోజన సదుపాయం కల్పించేందుకు ధన,వస్తు,ఆహారరూపాల్లో సహాయం అందించేందుకు జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార, వాణిజ్య పారిశ్రామికవేత్తలను స్వాగతిస్తున్నామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

# మెగా మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన కాకినాడ జిల్లా ఎస్పీ

మొదటిపేజి తరువాయి

నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది, హోం గార్డ్స్, మినిస్టరియల్ స్టాఫ్ కు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా వ్యాధులను గుర్తించి,తద్వారా నివారించుటకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయని అభిప్రాయపడి, పోలీస్ మెన్ వెల్ఫేర్ లో భాగంగా ఈ వైద్య పరీక్షల క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదరపు ఎస్పీ అడ్మిన్ ఎం.జె.వి.భాస్కరరావు, అదనపు ఎస్పీ ఏఆర్ ఎస్.శ్రీనివాసరావు, కాకినాడ ఎస్డీపివో పాటిల్ దేవరాజ్ మనీష్, మెడికవర్ హాస్పిటల్ నుండి డా. వసంతకుమార్, ఎండీ జనరల్ మెడిసిన్, డా. శుభాకర్ రావు, సెంటర్ హెడ్ డా. అభిలాష్, మేనేజర్ మరియు మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్‌లో పారిశ్రామిక సమ్మె జయప్రదం



**– నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కదం తొక్కిన కార్మికలోకం**

**– సర్పవరం జంక్షన్‌లో ర్యాలీ, మానవహారం, బహిరంగ సభ**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కాకినాడ రూరల్ పారిశ్రామిక ప్రాంతంలో జయప్రదం జరిగింది. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, ఓఎన్జిసి, ప్యారీ సుగర్, రిలయన్స్, ఆయిల్ కంపెనీలు వివిధ పరిశ్రమలు ఎదుట కార్మికులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేసి సమ్మె జయప్రదం చేశారు. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జట్టు వర్కర్స్ 600 మంది కార్మికులు స్వచ్ఛందంగా సమ్మె ప్రకటించి కోరమండల్ కంపెనీ గేటు ముందు నిరసన తెలియజేశారు. సర్పవరం జంక్షన్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించి అనంతరం విశాఖ డైరీ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ గోవిందరాజులు, సిఐటియు కాకినాడ రూరల్ కార్యదర్శి తొట్టిపూడి రాజా, సిహెచ్ అజయ్ కుమార్, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జట్టు వర్కర్ యూనియన్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాస్, అంగన్వాడీ యూనియన్ కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ కార్యదర్శి వీరమణి, ఆశా వర్కర్స్ యూనియన్ కాకినాడ రూరల్ కార్యదర్శి మొగలి బేబీ, మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం అత్యంత దారుణంగా రద్దు చేయడం నిరసనగా ఈ సమ్మె చేస్తున్నమన్నారు. దేశంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండుటెండలో కార్మికులు నిరసన తెలియజేశారన్నారు. అంగన్వాడి, ఆశా, పంచాయతీ కార్మికుల వర్కర్స్ జీతాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేయడం కోసం ఓటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ ప్రయత్నాలను కార్మిక వర్గం తిప్పుకొట్టకపోతే కార్మికులపై పెను భారాలు, పని గంటలు పెరుగుతాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ 8 గంటల నుండి 10 గంటల పని పెంచాలని చేసిన నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాల కోసం మాట్లాడకుండా పని గంటల పెంపుదల కోసం మాట్లాడడం ఓటమి ప్రభుత్వ పాలనను ఏ కోణంలో చూడాలని ప్రశ్నించారు. కాకినాడ రూరల్‌లో కొన్ని పంచాయతీ కార్మికులకు రెండు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదన్నారు. ప్రశ్నిస్తామని వచ్చిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు, కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కాకినాడ రూరల్ లో ఉన్న పరిశ్రమంలో స్థానికులకు 75% ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలని యాప్‌ల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు విడనాడకపోతే భవిష్యత్తులో తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ రూరల్ నాయకులు అంబటి రామకృష్ణ, వి.సూర్యం, చిట్టూరి విజయకుమార్ పరిశ్రమ కార్మికులు సత్యనారాయణ, బలరాం, సంగీతరావు, శ్రీహరి, రాంబాబు, సింహాద్రి, చంద్రశేఖర్, అప్పలరాజు, సాయి, వీరబాబు, శ్రీను, అంగడి శ్రీను, నూకరాజు, అప్పలరాజు, ధనుష్ కృపా, సురేంద్ర సివిల్ అండ్ మెకానిక్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాము, వీరభద్రరావు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు చామంతి, వరలక్ష్మి, అన్నపూర్ణ, మహాలక్ష్మి, రాజేశ్వరి, తనుజ, అప్పలకొండ, లక్ష్మి, పద్మ, బేబీ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సింహాద్రి, రోజా, రాణి, పంచాయతీ వర్కర్లు ఏసు, రాంబాబు, శ్రీను, సందీప్, రమణ, సుబ్బారావు, గణపతి, సుబ్రహ్మణ్యం, అప్పారావు, వరలక్ష్మి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి





**– కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి**

**– అన్ని రంగాల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : సిఐటీయూ**

**చింతూరు, మేజర్ న్యూస్** : కేంద్రంలో మూడవసారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళుతుంది. కావున కేంద్రంలో ఉన్న దాదాపు 11 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమ్మె పిలుపునివ్వడం జరిగింది. దాంట్లో భాగంగా చింతూరు మండల కేంద్రంలో భారీ ఎత్తున అన్ని రంగాల కార్మికులతో బస్టాండ్‌లో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్మికుల సమ్మెకి ప్రజా సంఘాలు యుటిఎఫ్ గిరిజన సంఘం మహిళా సంఘం (ఐద్వా) మద్దతు ఇవ్వడం జరిగింది.

అనంతరం ఈ సభలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పండా కృష్ణయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్, సిఐటియూ మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలో వచ్చిన తర్వాత కార్మికులకి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చి కార్మికుల మీద రుద్దాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయి అని, కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయి అన్నారు. కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి, కార్మిక హక్కులు కాపాడుకోవాలి అని, కార్మికులకి కనీస వేతనం 26,000 ఇవ్వాలి, స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి, అన్ని రంగాల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగాలకు గుర్తించాలి, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను ఆపాలి, కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి, ప్రతి ఒక్క కార్మికుడికి భీమా సౌకర్యాలు కల్పించాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయాలి, కూటమి ప్రభుత్వం పని గంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకోవాలని, విశాఖ ఉక్కు సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి, కొత్త లేబర్ కోడ్ సొమ్ములు ఆపాలని కార్మికులకు మెరుగైన సౌకర్యం కల్పించాలని, అన్ని రంగాలకు కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా చింతూరు బస్టాండ్‌లో సభ అనంతరం చింతూరు సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం సమ్మె ముగించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి మొట్టుమ్. రాజయ్య,అధ్యక్షులు కారం నాగేశ్వరావు, కారం సుబ్బారావు, మనోజ్, సంఘం అధ్యక్షులు మడివి శ్రీదేవి, అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి నూక రత్నం, ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షులు రవ్వ వీరమ్మ, వివోఏ జిల్లా అధ్యక్షులు గొర్రె లక్ష్మయ్య, మధ్యాహ్న భోజన కార్మికులు పుష్ప, స్కూల్ శానిటైజర్ వర్కర్ యూనియన్ నాయకులు సురేష్, సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ కుంజా రామరాజు, గ్రామపంచాయతీ మడకం రాములమ్మ, జిసిసి హమాలి స్వామి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ శానిటేషన్ వర్కర్లు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళాలు



**ఆత్రేయపురం ,మేజర్‌న్యూస్** : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహికేశ్వరస్వామి అన్నదాన పథకానికి బుధవారం అనకాపల్లికి చెందిన దూరి శ్రీనివాస సుబ్రహ్మణ్య శాస్త్రి , సునీత దంపతులు రూ.25 వేలు; హైదరాబాద్ కు చెందిన జి.జనార్దన్, కె.విశ్వనాధ శాస్త్రి, వి.శ్రీనివాస్ రూ.10,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం దాతలకు ఆశీర్వచనం చేయించి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : సచివాలయాల ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని డిఎల్‌పిఓ ఎస్.టి.వి.రాజేశ్వరరావు, ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్ లు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పంచాయితీ పురోగతి సూచికపై శిక్షణా కార్యక్రమం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీల అభివృద్ధిని సమగ్రంగా అంచనా వేసే విధానాలు, సూచికల ప్రాముఖ్యత, డేటా సేకరణ విధానం, మరియు వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియలపై సుదీర్ఘంగా తెలియజేసారు. పంచాయితీ పురోగతి సూచిక గ్రామీణ అభివృద్ధిని కొలిచే ముఖ్యమైన పరికరం అని, ఈ సూచిక ద్వారా పంచాయితీల ప్రగతిపై స్పష్టమైన అవగాహన ఏర్పడి,తదుపరిఅభివృద్ధి ప్రణాళికలు రూపొందించు కోవచ్చు అని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమములో డిప్యూటీ ఎంపిడిఓ డి.చిన్న అబ్బులు, పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, మరియు ఎ.ఎన్.యం.లు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ‘బిజెపి’ సంస్థాగత ఎన్నికలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని రంపచోడవరం మండలంలో బిజెపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్నికలు రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతి కుమారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పార్టీ సంస్థాగత ఎన్నికలు జిల్లా ఇంచార్జ్ పుట్ట గంగయ్య సూచనలు మేరకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని పార్టీ నాయకులు ప్రకటించారు. బీజేపీ అధ్యక్షునిగా సోళ్ల విశ్వరెడ్డి( చెరువూరు), ప్రధాన కార్యదర్శిగా సవర్ల అబ్బారెడ్డి (పెదపాడు) ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని నూతన కమిటీలు ఎన్నిక జరిగిందని భారతీయ జనతా పార్టీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) అన్నారు. బుధవారం నుండి వారు పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బాధ్యతలు స్వీకరిస్తారని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఈక బుల్లికొండలదొర తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణ రెడ్డి, తుర్రం బాబురావు, సారపు ప్రతాప్ దొర, గురు ప్రసాద్, చిలక రెడ్డి, కారు లక్ష్మి, మడకం లక్ష్మణ దొర, ముత్యాల రెడ్డి, కారం చిన్నబ్బాయి దొర తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికాగ్రహం



**- మోడీ ప్రభుత్వ విధానాలే ప్రజల పేదరికానికి కారణం**

**- దోపిడికి వ్యతిరేకంగా ఉధృత పోరాటాలకు పిలుపు**

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, విశాఖ ఉక్కు ప్రభుత్వరంగ సంస్థల ప్రవేటీకరణ ఆపాలని, భవన నిర్మాణం, ఆటో, హమాలి, ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సంక్షేమబోర్డులు ఏర్పాటు చేయాలని, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, వివోఏ తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఈపీఎఫ్ కనీస పెన్షన్ 9వేలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, నిత్యవసర ధరలు తగ్గించాలని కోరుతూ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కాకినాడ మెయిన్ రోడ్డు హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద నుండి భారీ ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకుంది. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, జేఏసీ మాజీ నాయకులు ఆచంట రామారావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్, గొడుగు సత్యనారాయణ, రైతు కూలీ సంఘం నాయకులు వల్లూరి రాజబాబు, ఐఎన్టీయుసి ఏపీ అండ్ తెలంగాణా ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు నవీన్ రాజ్ మాట్లాడుతూ, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆదినారాయణ, ఏపీ ఎమ్మెస్ ఆర్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు స్వామి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం భారత కార్మికులను ఏ హక్కులు లేని, యాజమాన్యాల దయాదాక్షిణాల మీద ఆధారపడే బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్లు కరోనా సమయంలో తీసుకు వచ్చిందని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మోడీని అనుసరిస్తూ 8గంటల పనిని 10 గంటలకు పెంచుతూ చేసిన క్యాబినెట్ తీర్మానాన్ని ఖండించారు. ఈ లేబర్ కోడ్లు అమలు అయితే పర్మినెంట్ ఉద్యోగాలు అనేవి ఏవి ఉండవని, ఫిక్స్ డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ వంటి తాత్కాలిక ఉపాధి మాత్రమే దొరుకుతుందని, యాజమాన్యాలు చట్టాలను అతిక్రమిస్తే కార్మిక చట్టాల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిన స్థానంలో పరిహారాలతో సరిపెట్టారని, హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా పోరాడే కార్మికులను నేరపూరిత చర్యలుగా గుర్తించి శిక్షించే అధికారాలు ఈ లేబర్ కోడ్లు కల్పిస్తాయన్నారు. రోజుకు 178 రూపాయలతో కార్మికుడు కుటుంబంతో ఎలా బ్రతుకుతారని జాతీయ కనీస వేతనాన్ని ఆమోదించిన రాజకీయ పార్టీలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. చట్టపరంగా, న్యాయపరంగా కార్మిక హక్కులకు భంగం వాటిల్లుతుంటే తెగించి పోరాడటమే కార్మికుల ముందున్న కర్తవ్యం అని తెలియజేశారు. బ్రిటిష్ దోపిడీ కంటే మరింత దారుణంగా కార్మికుల శ్రమను దోచుకునేందుకు భారత పెట్టుబడిదారీ వర్గం చేస్తున్న కుట్రలను వర్గపోరాటాలతో సమాధానం చెప్పాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, మెడిశెట్టి వెంకట రమణ, పలివేల వీరబాబు, అంగన్వాడీ కాకినాడ నాయకులు జ్యోతి, రమణమ్మ, చామంతి, కాకినాడ నగర ఆశాలు భారతీ ప్రియ, వేణి, నాగలక్ష్మి, వరలక్ష్మి, సత్య, వివోఏ సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగాభవని, మధ్యాహ్నం భోజనం పథక కార్మికులు, ఆటో డ్రైవర్ల సంఘం నాయకుకు ప్రకాశరావు, కార్పెంటర్ సంఘం సభ్యులు, బ్యాంకు ఉద్యోగులు, బిఎస్ఎన్ఎల్ నాయకులు మహేశ్వరరావు, పెన్షనర్స్ సంఘం కార్యదర్శి నూకరాజు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ 104, ఏపీఎంఎస్ఆర్యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, నగర అధ్యక్షులు స్వామి, కార్యదర్శి వర్మ, 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ, అర్బన్ హెల్త్ సెంటర్ నాయకులు గెద్దాడ సత్యన్నారాయణ, ఏఐటీయూసీ నాయకులు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం కాకినాడ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు టి.అన్నవరం, బంగారు రాజేష్, ఈశ్వరరావు, శ్రీను, బొబ్బిలి సత్యనారాయణ, ఐఎన్టీయుసి నాయకులు బి.బూరమ్మ, టీఏఎస్ కుమారి, సాయి గణేష్, ఎండి బషీర్, విజయ్ కుమార్, రవి, వి.వి.రమణ, శివారెడ్డి, జే.వెంకటేశ్వర్లు, జి.ఆదినారాయణ, ఐఎఫ్టియు నాయకులు పోర్ట్ ఏరియా కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహ, ఎల్లారావు, సత్తిబాబు, రాఘవ, నూకరాజు, గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజేష్, వీరబాబు, తలుపులు, శ్రీను, ప్రసాద్, కృష్ణ, నాయుడు, పంచాయతీ వర్కర్స్ గోపాలకృష్ణ, ఎఐసీసీటీయూ నాయకులు చిన్నిబిల్లి నాగేశ్వరరావు, పి.నరసరాజు, ఎస్.ప్రసాద్, బి.నాగు, కె.చిన్నబాబు, జి.నాగమణి, కె.రాజు, గుబ్బల నాగేశ్వరరావు, బి.శ్యామ్, ఏఐఎఫ్టియు నాయకులు అంజిబాబు మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి



**- శిక్షణా కార్యక్రమములో ఆర్డీవో ఎస్.మల్లిబాబు వెల్లడి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజక వర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేసన్ అధికారి మరియు ఆర్డీవో ఎస్. మల్లిబాబు, కాకినాడ ఆర్డీవో కార్యాలయములో బూత్ స్థాయి అధికారుల వారం రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంబించారు. కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో గల 264 పోలింగు స్టేషన్ కేంద్రములు కలవని బూత్ స్థాయి అధికారులు ఎన్నికల సంఘం ఆదేశముల మేరకు క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ప్రతి బూత్ స్థాయి అధికారులు ఫారం 6, 6ఎ,7 మరియు 8లో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు సహాయ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తరపున దరఖాస్తుదారుల నుండి క్లెయిమ్లు మరియు అభ్యంతరాలను సేకరించడం, క్లెయిమ్లు మరియు అభ్యంతరాలకు సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడానికి మరియు క్షేత్ర స్థాయి సందర్శన తర్వాత, దాని నివేదికను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి సమర్పించడం, ఇంటింటికీ తిరిగి సందర్శించి, బదిలీ చేయబడిన, మారిన, వలస వచ్చిన, చనిపోయిన ఓటర్లను తనిఖీ చేయడం, తనకు కేటాయించిన పార్ట్ కు సంబంధించిన ఓటర్ల జాబితాలను తరచుగా సందర్శించడం మరియు స్థానిక ప్రజలతో, ముఖ్యంగా పెద్దలతో మరియు స్థానిక ఎన్నికైన ప్రతినిధులతో సంభాషించడం, ఓటరు జాబితాలో చనిపోయిన, మార్పిడి చేయబడిన, నకిలీ ఓటర్ల పేర్లను తొలగించుటకు గుర్తించడం, సంబంధిత రాష్ట్రంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లతో ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించడం మరియు దిద్దుబాట్లు మొదలైన వాటిని గుర్తించడం, పోస్టాఫీసు నుండి తిరిగి వచ్చిన ఎన్నిక్ల గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం, జాబితా నుండి పేర్ల తొలగింపుపై అభ్యంతరాలు స్వీకరించబడిన ఓటర్లకు నోటీసు జారీ చేయడం, నివేదికలు, ఫారంలను ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కిసమర్పించవలెనని ఎన్నికల సంఘంకుఆదేశములకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించియున్నారు.ఈ యొక్క శిక్షణా కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ, డిప్యూటీ కలక్టరు భారతి, కాకినాడ రూరల్ తహశీల్దార్ ఎస్.ఎల్.ఎన్.కుమారి, డిప్యూటీ తాహసిల్దార్ సురేశ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వాడపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ వాడకం తగ్గించి గోనెసంచులు వంటివి వినియోగించుకుని వాడపల్లి గ్రామం ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని తాసిల్దార్ టి.రాజేశ్వరరావు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లు అన్నారు. బుధవారం వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద గ్రామస్తులు, షాపుల యజమానులతో స్వచ్ఛ భారత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్‌రహిత వాడపల్లిగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్లాస్టిక్ వాడకం నిషేధం గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

# పారిశుద్ధ్య మెరుగుకు కృషి చేయాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గ్రామా ల్లోని పారి శుద్ధ్య మెరుగుకు అధికారులంతా కృషి చేయాలని డిఎల్‌పిఓ ఎస్.టి.వి.రాజేశ్వరరావు, ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్ వెంకట రామన్ లు అన్నారు. బుధవారం ఆత్రేయపురం గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య మెరుగుపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని మొత్తం జనాభా 6022కు గ్రామంలోని మొత్తం గృహాలు 2226 పారిశుధ్య ప్రయోజనం కోసం 4 మంది కార్మికులు నిమగ్నమై ఉన్నారని, సిబ్బంది ఇంటింటికీ చెత్తను వారానికి రెండుసార్లు సేకరిస్తున్నారని, పారిశుధ్య ప్రయోజనం కోసం ట్రాక్టర్ మరియు ట్రై సైకిళ్లను ఉపయోగిస్తున్నారు అని తెలియజేసారు. గ్రామంలో పారిశుధ్య పరిరక్షణను మరింత మెరుగుపర్చేందుకు ఇంకా ఇద్దరు పారిశుధ్య కార్మికులను నియమించేందుకు పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చిన్నబ్బులు, కార్యదర్శి శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టుల భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతం చెయ్యాలి



**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతం చేస్తూ ఆయా ప్రాజెక్టులు ముందుకు సాగేందుకు అధికారులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్, టీ.నిషాంతి, ఆర్డీవో కే.మాధవి, భూ సేకరణ విభాగం మరియు వివిధ శాఖల అధికారులతో కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్, జాతీయ రహదారి 216 మరియు జాతీయ రహదారి బైపాస్ రోడ్డు అంశాల పురోగతిపై సమీక్షించారు, భూసేకరణకు సంబంధించి ఎలైన్మెంట్ మ్యాపులు రూపకల్పన, భూ నష్ట పరిహారాల చెల్లింపుకు నిధులు మంజూరు మరియు చెల్లింపులు అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ భూసేకరణ సెక్షన్ అధికారి ఏసుబాబు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ మహేష్ కుమార్ అధ్యక్షతన మినీ ఫిషింగ్ హార్బర్ కమిటీ సమావేశం



**అమలాపురం,మేజర్‌న్యూస్** : అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్ పూర్తిస్థాయి నిర్వహణ కొరకు మౌలిక వసతులను కల్పించాలని రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మినీ ఫిషింగ్ హార్బర్ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధ్యక్షతన మినీ ఫిషింగ్ హార్బర్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి హార్బర్లో పూర్తిస్థాయి వసతులు గూర్చి సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దేవ వరప్రసాద్ రిటైర్డ్ ఐఏఎస్ వారు పలు సమస్యలను కమిటీ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సుమారు రూ 30 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ మినీ హార్బర్ ప్రాజెక్టు రూ.23 కోట్లు పనులు నిర్వహించి 2023లో అప్పగించడం జరిగిందని తెలిపారు. మిగిలిన రూ.7 కోట్లకు సంబంధించి విద్యుత్ సరఫరా త్రాగునీరు అప్రోచ్ రోడ్లు మౌలిక సదుపా యా లు కల్పన జరగాల్సి ఉంద ని ఆయన స్పష్టం చేశారు. అప్పట్లో ఏడు కోట్లు నిధులు సకాలంలో వినియోగించని కారణంగా వేరే పనులకు వినియోగించారని ఆయన స్పష్టం చేశారు. జల వనరుల శాఖ ద్వారా టెండర్లు పిలిచి చేపట్టిన ఈ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. ప్రస్తుతం నిత్యం ఈ హార్బర్ నందు 70 పడవ లు చేపల ఉత్పత్తులను దిగు మతి చేస్తున్నాయన్నారు. దీనికి పూర్తిస్థాయిలో వసతులు కల్పించిన యెడల రోజువారి సుమారు 200 పడవలు రాకపోకలు సాగించి అధిక చేపల ఉత్పత్తి ఎగుమతి దిగుమతి లావాదేవీలు జరిగి మత్స్యకారుల జీవనోపాదులు మెరుగుపడతాయన్నారు. ప్రతిరోజు ఈ మినీ హార్బర్ నుండి సింగపూరు బెంగుళూరు, గోవా, హైదరాబాదు, ముంబాయి, కేరళలకు చేపల ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయన్నా రు. మినీ హార్బర్‌కు వెళ్లే అప్రోచ్ మార్గం సుమారుగా 1.75 కిలోమీటర్లు మొక్కలతో ఉందని ఉపాధి హామీ అనుసంధానంతో సుమారు రూ 20 లక్షల అంచనా వ్యయంతో రోడ్డు వేయించాలని కమిటీ సభ్యులు సూచించారు. మినీ హార్బర్‌కు త్రాగునీటి వసతి కొరకు రూ.30 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపా దనలు రూపొందించమన్నారు. విద్యుత్ సరఫరాకై రూ. 20 లక్షలు అంచనా వ్య యంతో ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు. ఈ యొక్క బేసిక్ వసతులు కల్పించిన ఎడల రోజువారి 200 బోట్లు మాస్ స్కేల్లో హార్బర్‌కు చేరి మత్స్య సంపద లావాదే వీలును నిర్వహించేందుకు వవెసులపాటు కలుగుతుం దన్నారు. చేపల వేటకు సంబంధించి మత్స్యకార పడవలకు రాయితీతో కూడిన పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయాల్సి ఉందని అదే విధంగా మత్స్య ఉత్ప త్తులు ఎగుమతికి ప్రధాన వనరు అయిన ఐస్ ఫ్యాక్టరీని స్థానికంగా స్థాపించాల్సి ఉందన్నారు. మిగిలిన ప్రాంతాల కంటే అంతర్వేది సమీపంలో సముద్రపు అలల తాకిడి తక్కువగా ఉండి మత్స్యకారులు గోదావరి వెంబడి రాక పోకలు చేపట్టి వేట సాగించేందుకు మంచి అవకాశం స్థానికంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఈ మినీ హార్బర్‌కు పూర్తిస్థాయి వసతులు కల్పనకు కృషి చేయడం జరుగుతుందని ముందుగా ఇప్పటివరకు నిర్వహించిన పనులపై పూర్తిగా విచారించి తదుపరి వసతులు కల్పన కొరకు కార్యాచరణ ప్రణా ళికను రూపొందించడం జరుగుతుందన్నారు. మెకానైజ్డ్ మోటార్ పడవల బెర్తింగ్ చార్జీలు వచ్చే ఆదాయాన్ని బేరీజువేస్తూ, ఉపాధి హామీ అనుసం ధానంతో అప్రోచ్ రోడ్డు, ఆర్డబ్ల్యూఎస్, ఏపీ ఈడీసీఎల్ సమన్వయంతో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మత్స్యశాఖ ఆయిల్ కంపెనీ సమన్వయంతో పెట్రోల్ బంకు, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా ఐస్ ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 62 ట్రాన్స్‌పాండర్స్ మేకనైజ్డ్ బోట్లకు కమ్యూనికేషన్ నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీ సభ్యులు అధికారులు వర్తకులు ఎగుమతిదారులతో మరల ఈనెల 23న సమీక్ష నిర్వహించి పూర్తిస్థాయిలో ఒక అవగాహన ఏర్పరచుకుని మొత్తం యాక్టివిటీపై అంచనా వేస్తూ అదే స్థాయిలో వసతులు కల్పనకు సమగ్ర ప్రతి పాదనలతో కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిశాంతి, ఆర్డీవో కే.మాధవి, మత్స్య శాఖ ఏడి వర్ధన్, అంతర్వేదిపాలెం సర్పంచ్ శ్రీనివాస్, బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరాజు, డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రావులపాడు విద్యార్థులు వినూత్న ప్రదర్శన



**రావులపాలెం, మేజర్ న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ 2.0 మీటింగ్ సక్సెస్ చేయాలని ఉద్దేశంతో టీచర్లు పడుతున్న శ్రమ అంతా ఇంత కాదు. టీచర్స్‌తో పాటుగా విద్యార్థులు కూడా తమదైన శైలిలో వినూత్న ప్రదర్శన చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు మంచి ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో భాగంగా మండల పరిధిలోని రావులపాడు ఉన్నత పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు మెగా పిటియం 2.0 ఆకారంలో చూపరులను ఆకట్టుకునే విధంగా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఆర్.మధు, కె.వి.శేఖర్, జ్యోతి బసు, జి.వి.గిరి, పి.ఎస్.హెచ్.ఎం.సత్యవతి, వీరవేణి, శ్యామల కుమారి, మేరీ జోన్స్, సుజాత, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మేము సైతం ... కోనసీమ జిల్లా పోలీసుల చేయూత



## –ఎస్ఐ, కానిస్టేబుల్ కుటుంబాలకు 8 లక్షల ఆర్థిక సాయం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : ఆపదలో ఉన్న కుటుంబాలకు మేము సైతం అండగా ఉన్నామంటూ కోనసీమ జిల్లా పోలీసులు చేయి చేయి కలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్ఐ అశోక్ కుమార్, కానిస్టేబుల్ బ్లేసన్ జీవన్ కుటుంబాలకు బుధవారం 8 లక్షల సాయం అందించారు. గత నెల 26న విధి నిర్వహణలో భాగంగా ఆలమూరు నుంచి హైదరాబాదు వెళుతున్న ఆలమూరు ఎస్సై మద్దాల అశోక్, ఆత్రేయపురం కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ లు తెలంగాణ రాష్ట్రం కోదాడ సమీపంలో రోడ్డు ప్రమాదంనకు గురై మృతి చెందినారు. వారి కుటుంబాలకు తోడుగా మేము ఉన్నాము అంటూ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన అన్ని పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్లు అందరూ కలిసి ఎస్సై మద్దాల అశోక్ కుటుంబీకులకు 4 లక్షలు మరియు కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబీకులకు 4 లక్షలు ఆర్థిక సాయం అందించారు. 8 లక్షలు చెక్కులను కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధముగా 2014 బ్యాచ్‌కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు అదనముగా 68 వేల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఎస్సై మద్దాల అశోక్ కుటుంబ సభ్యులకు అందజేసినారు.

# మండల పరిషత్ కార్యాలయంలో పిఏఐ 2.0పై శిక్షణ - పాల్గొన్న అధికారులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు, పంచాయతీ సెక్రటరీలకు డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, ఎఎన్ఎంలకు పంచాయతీ పురోభివృద్ధి 2.0పై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ట్రైనీలు 2.0 అమలు తీరుపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ త్సలికి దొరబాబు, సిడిపిఓ జి.ఉష, ఏఓ కె.సంజయ్‌కుమార్, ఎఎస్‌డబ్లూఓ వాణి, ఆర్.డబ్లూ.ఎస్ జెఇ శ్రీరామ్, పశు వైద్యులు డా.గోలి శ్రీరామ్, ఎపిఎం సూర్యనారాయణ, పంచాయతీ సెక్రటరీలు నక్కా సత్యనారాయణమూర్తి, బి.బి.వి.వి.రమణ, శ్రీనివాసరావు, ప్రతాప్, సుభాని, శ్రీనివాస్, మండలంలోని పలువురు సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఎఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# 11న విద్యుత్ సరఫరాకు అంతరాయం

## – ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురంలో ఎంఆర్ కాలేజ్ వద్ద గల విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తులలో భాగంగా ఈ నెల 11వ తేది శు క్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణ పరిధిలోని పట్టణ పరిధిలో గల సుధాకాలనీ, బ్యాంక్ కాలనీ, యానాదుల కాలనీ, కొండయ్యపేట, లలిత నగర్, పద్మనాభ కాలనీ, పి.ఎ.నగర్, సామర్లకోట రోడ్డు, విశాలాక్షి లేఅవుట్, రామారావుపేట, మున్సిపల్ సెంటర్, ఎం.ఆర్.కాలేజ్ ఏరియా, ఎంఆర్ఓ ఆఫీసు ఏరియా, ఎంపిడిఓ ఆఫీస్, ఆర్డీఓ ఆఫీస్, వరహాలయ్యపేట, శోభాథియేటర్, ఆర్టీసి కాంప్లెక్స్, మెయిన్‌రోడ్‌లో చలమయ్య లాడ్జి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని, పెద్దాపురం ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆర్‌సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




**కాకినాడ, మేజర్ న్యూస్** : కార్మికులు రైతులు చేస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ) కాకినాడ జిల్లాలో ఆర్టీసీ డిపో వద్ద పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శివకోటి రాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు,నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని, రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని మరియు విశాఖ ఉక్కు పరిశ్రమలో తొలగించిన తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వడ్లమూరి మంగా మరియు కాకినాడ పట్టణ నాయకులు వరలక్ష్మి, జీవన ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలపై సమీక్ష





**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అధ్యక్షతన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పై సమీక్ష సమావేశం బుధవారం రంపచోడవరంలో జరిగింది. తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రంపచోడవరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ త్వరలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు అందరి సమన్వయంతో జరుగుతాయని తెలిపారు. కాగా ఈనెల 15వ తేదిన అడ్డతీగల మండలంలో తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ ఎన్నిక, అలాగే 16వ తేదీన గంగవరం మండలం పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నాయకులు మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం శ్రమించిన అందరికీ సముచిత స్థానం కల్పించేలా ఎమ్మెల్యే చొరవ తీసుకొని పార్టీఅధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశానికి రంపచోడవరం నియోజకవర్గం పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూ రమేష్, వంతల రాజేశ్వరి, జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, కరక వెంకటరమణ, దంతులూరి శివరామరాజు, 11 మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, జమాల్ ఖాన్, సొసైటీ సభ్యులు, నియోజకవర్గం ఎన్నికల సంస్థాగతఎన్నికలపరిశీలకులు కొత్త వెంకటేశ్వర రావు, ముడి నారాయణస్వామి, 11 మండలాల ఎన్నికల పరిశీలకులు గొంది నాగేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్ అప్పారావు, మహిళానాయకులు, తెలుగుదేశంపార్టీ సీనియర్‌నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారు ఆషాఢ మాస జాతర మహోత్సవాలు సందర్భంగా దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా బుధవారం శ్రీ మరిడమ్మ అమ్మవారిని వేద పండితులు, ఆసాదులు ప్రత్యేకంగా అలంకరించారు.
అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అసిస్టెంట్ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారి ఆషాఢ మాస జాతర 15వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది కె.వెంకటరమణ, క్రాంతీవీర్, వరహాలు, గౌరి, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 10న తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా తల్లిదండ్రుల సమావేశాలు (%గుఈ)

**-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** విద్యార్థుల విద్యా ప్రగతి, ప్రవర్తన, హాజరు మరియు శారీరక-మానసిక అభివృద్ధి పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా చర్చించేందుకు జూలై 10న జిల్లావ్యాప్తంగా తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 976 ప్రభుత్వ పాఠశాలలు, 568 ప్రైవేట్ పాఠశాలలు, మరియు 126 ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఒకేసారి %గుఈ%లు నిర్వహించనున్నట్లు తెలియ చేశారు. విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వ్యక్తిగతంగా సమాచారం ఇచ్చి, విద్యా మార్గదర్శకాలను సూచించడం జరుగుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ సర్పంచులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, అలాగే ప్రభుత్వ అధికారులు హాజరై విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు తమ అభిప్రాయాలను పంచుకోనున్నట్లూ తెలియచేశారు. తల్లిదండ్రులంతా తప్పకుండా హాజరై తమ పిల్లల భవిష్యత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పి ప్రశాంతి విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుంది



**- మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, ఎంపీ సానా సతీష్ బాబు సతీమణి సానా నాగజ్యోతి**

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కార్పొరేషన్ ఒకటో డివిజన్లో నాయకుల ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మితో కలిసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సతీమణి సానా నాగజ్యోతి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. డివిజన్లో పర్యటించి ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సానా సతీష్ బాబు సతీమణి సానా నాగజ్యోతి మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏ ఇంటికి వెళ్ళినా ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, ప్రభుత్వ పాలన పట్ల ప్రజలంతా ఎంతో సంతృప్తితో ఉన్నారని తెలిపారు. తాను కుటుంబ సాధికారిక సమితి (కె.ఎస్.ఎస్.) సభ్యురాలుగా ప్రతి గడపకి వెళ్లి నాపరిధిలోని కుటుంబాలను కలసి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను వివరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పేరాబత్తుల లోవబాబు, మాజీ డిప్యూటీ మేయర్ కాళ్ళ సత్తిబాబు, 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలిక ఉషారాణి, 50 డివిజన్ త్రిమూర్తులు గాయత్రి, మహిళ నాయకురాలు బొజ్జ భవాని, లక్ష్మి డివిజన్ నాయకులు, చింతపల్లి అర్జున్, న్యూటన్ ఆనంద్,శివ, నులుకుర్తి వెంకటేశ్వరరావు గుబ్బల సత్తిబాబు, పెనమచ్చల విటల్ రాజు, తుమ్మలపల్లి వాసు మరియు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గోరింటలో కేంద్ర బృందం పరిశీలన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో బుధవారం కేంద్ర బృంద సభ్యులు పంచాయతీరాజ్ వ్యవస్థలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. దీనిలో భాగంగా పంచాయతీలో శానిటేషన్, పంచాయతీ కార్యాలయాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని, స్కూల్‌ను, బి.ఎస్.ఎన్.ఎల్.మరుగుదొడ్లు పరిశీలించారు. వారి వెంట పెద్దాపురం మండల ఇన్‌చార్జి ఇఓ & పిఆర్‌డి త్సలికి దొరబాబు, పంచాయతీ సెక్రటరీ ఈశ్వరరావు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కార్పోరేట్ ఎజెండాను అమలు చేస్తున్న బిజెపి

**- లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని కోరుతూ సమ్మె**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి కేంద్రంలో బిజెపి ప్రయత్నం చేస్తూ కార్పోరేట్ అజెండాను అమలు చేస్తుందని, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ప్రభాకరవర్మ విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాయడం కోసం లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని విమర్శించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పెద్దాపురం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మె మండల ఉపాధ్యక్షురాలు దాడి బేబి అధ్యక్షతన బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభాకరవర్మ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి క్రాంతికుమార్ కార్మికుల సమ్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలు యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ రద్దు చేయాలి

**-కార్మిక సంఘాలు డిమాండ్**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ( సిఐటియు) మండల కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేటలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు కొల్లు సత్తిబాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలలో అనేక కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో పెట్టుబడిదారులకు వీలుగా ఉండే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ వారి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను బిజెపి కాలరాస్తుందని తక్షణం లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోకపోతే కార్మికుల యొక్క ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ లేబర్ కోడ్ ల వల్ల యూనియన్ పెట్టుకుని హక్కు ఉండదని 8 గంటల పని విధానం తొలగించి 12 గంటల పనిని విధానాన్ని తీసుకువస్తారని అన్నారు. అనేకమంది కార్మికులు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న హక్కులను నేడు బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తుందని తక్షణం కార్మికులకు హాని కలిగించే చట్టాలను వెనక్కి తీసుకోవాలని లేకుంటే మరింత పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోరా సత్తిబాబు, వైస్ ప్రెసిడెంట్ బుజ్జి, కింగ్ దుర్గ, కంది బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో కార్మికులు ర్యాలీ




**రావులపాలెం,మేజర్‌న్యూస్** : కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను రావులపాలెంలో కార్మికులు విజయవంతం చేసారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి నూకల బలరాం సిఐటియు, ఎఐటియుసి, సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా కళా వెంకట్రావు జంక్షన్ నుండి వందలాదిగా వచ్చిన కార్మికులతో హైవే మీదుగా రెండు కిలోమీటర్ల మేర ర్యాలీ చేసారు.కార్మికులను ఏ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు తగ్గించాలని, రైతు పండించే అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలకు చట్టం చేయాలని ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేసారు. జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించి నినానాదాల చేసారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని నినాదాలు చేసారు. ఈ సందర్భంగా నూకల బలరాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్నారన్నారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, డ్రైవర్లకు ఉరితాడు బిగించే భారత న్యాయ సంహిత చట్టం సెక్షన్ రద్దుచేయాలని డిమాండ్ చేసారు. కంద, కొబ్బరి, ట్రాన్స్పోర్ట్, ఆటో డ్రైవర్లకు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చెయ్యాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షులు వెంకటలక్ష్మి, కార్యదర్శి సూర్య కళ, రాణి, ఆశ నాయకులు గౌరీ, లక్ష్మీ, మధ్యాహ్న భోజన పథకం నాయకులు లక్ష్మీ, శానిటేషన్ వర్కర్స్ నాయకులు సత్యవేణి, స్కూల్ నైట్ వాచ్మెన్ జిల్లా నాయకులు రాంబాబు, శ్రీ కనకమాలక్ష్మి ఇసుక ర్యాంపు నాయకులు రమేష్, శ్రీను, కంద లోడింగ్ అన్లోడింగ్ నాయకులు సూరిబాబు, కాశి, నాగు అంకాలు, శివ, వై.శ్రీను, యు.రాంబాబు, ఎం.శ్రీను, బి.రాంబాబు, త్రిమూర్తులు, ప్రకాష్, వెంకన్న బాబు, సింహాద్రి, రామాంజనేయులు, ఏసమ్మ, శీలం నాగేశ్వరరావు, గాజులు, పెద్ద ఆదినారాయణ, బుద్ధ శ్రీను, నాని, దుర్గారావు, పూల వెంకటేశ్వరరావు, పలివెల సత్తిబాబు, ఉల్లి సంచార వర్తక సంఘ అధ్యక్షులు పాపారావు, కార్యదర్శి చిన్న, కోశాధికారి సూరన్న, మందపాలెం ఇసుక ర్యాంపు నాయకులు తాతారావు, రాజు, కొబ్బరి వలపు నాయకులు కె.రామకృష్ణ, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు లేనిన్ బాబు, గోపాలపురం నాయకులు విష్ణు, జిల్లా నాయకులు అధికసంఖ్యలో కార్మికులు, ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

### -పిఠాపురం యూనిట్ అధ్యక్షులుగా ఏ.శ్రీకృష్ణ



**పిఠాపురం,మేజర్‌న్యూస్:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం యూనిట్ ఏపీఎన్జీవో అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి, కాకినాడ టౌన్ యూనిట్ అధ్యక్షులు కామ్రేడ్ అరదాడి సత్తిరాజు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నామినేషన్ ప్రక్రియలో 11 పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ వచ్చినందున నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారిగా కాకినాడ టౌన్ కార్యదర్శి కామ్రేడ్ డి.రామ్మూర్తి, ఉమ్మడి తూ గో జిల్లా శాఖ ఉపాధ్యక్షులు కామ్రేడ్ సరేళ్ళ చంద్రరావు ఎన్నికల పరిశీలకులుగా నియమించబడినట్లు తెలిపారు. ఈ ఎన్నికలలో పిఠాపురం యూనిట్ అధ్యక్షుడుగా ఏ. శ్రీకృష్ణ,(సీనియర్ అకౌంటెంట్, ట్రెజరీ ఆఫీస్, పిఠాపురం), కార్యదర్శిగా పి సురేష్ కుమార్, (టైపిస్ట్, ఆర్.ఆర్.బి.హెచ్ జూనియర్ కాలేజ్ పిఠాపురం), ట్రెజరర్‌గా పిసాయికుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కెఎస్.శ్రీనివాస ఆచార్య , ఉపాధ్యక్షులుగా ఆర్ఎస్ కుమార్, సి.హెచ్ అనంతలక్ష్మి, యస్ శ్రీనివాసరావు మరియు సంయుక్త కార్యదర్శులుగా గా శ్రీమతి కే.హైమా, కే.నూకరాజు, మహమ్మద్ ఇమ్రాన్ మొహిద్దిన్, సంయుక్త కార్యదర్శి (ఉమెన్) గా ఎస్.కె.పద్మ వేణి ఎన్నికైనారు. నూతన కార్యవర్గానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు మరియు జిల్లా కార్యవర్గము అభినందనలు తెలియజేసినారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గుద్దటి రామ్మోహన రావు, కార్యదర్శి కామ్రేడ్ పేపకాయల వెంకటకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ పసుపులేటి శ్రీనివాస్, జిల్లా సహాయ అధ్యక్షులు కామ్రేడ్ మట్టపర్తి వెంకటేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కామ్రేడ్ ఎరుబండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన చంద్రబాబు



### -మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి

**అనపర్తి, మేజర్ న్యూస్** : సూపర్ సిక్స్ పేరుతో అమలు చేయలేని వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసి కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టారని, ఇది ప్రజా మోసపూరిత ప్రభుత్వమని అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ అను అంశంపై అనపర్తి వైయస్ఆర్సీపీ కార్యాలయంలో సంబంధిత కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మోసాలకు పాల్పడడంలోను,వెన్నుపోటు పొడవడంలోను చంద్రబాబు 40 ఏళ్ల ఘన చరిత్ర గల వ్యక్తిగా నిలిచారని , సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టేందుకు బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం ద్వారా రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలిపారు.పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు మోసాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశారో వివరించాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయనందువల్ల జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం వైఫల్యాన్ని తెలిపేలా క్యూఆర్ కోడ్ ను ఉపయోగించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతీ కుటుంబం సగటున రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు నష్ట పోయారని,ఏయే పథకాలు నిలిపివేయడం వల్ల నష్టపోయారో,ప్రజలకు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు నడుంబిగించాలని అన్నారు. ఈ కార్యకర్త భయపడవలసిన అవసరం లేదని, ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల పార్టీ నాయకులు, నేతలు, యువజన విభాగం ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు,మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థాయిని మించి మాట్లాడడం మంచిది



**జగ్గంపేట,మేజర్‌న్యూస్** : ఎవరి స్థాయిని మించి వాళ్లు మాట్లాడడం వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని, ప్రశాంత రాజకీయ వాతావరణంలో నడుచుకోవచ్చని ఆఫీసియల్ ఫోక్ పర్సన్ జిల్లా అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనువాసు, జగ్గంపేట మండలం వైసిపి అధ్యక్షుడు రావుల గణేష్ రాజా లు తెలిపారు. బుధవారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల గణేష్‌రాజా మాట్లాడుతూ ఈనెల 6న గోకవరం రోడ్లో సాయి బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తమ యువ నాయకులు తోటరాంజి మాట్లాడిన మాటలకు మంగళవారం కిర్లంపూడి మండలం టిడిపి నాయకులు రాంజీని కించపరచినట్లు మాట్లాడిన మాటలకు ఖండించారు. పబ్బులకు క్లబ్లకు మా నాయకుడు వెళ్తారని చెప్పిన మాటలకు గణేష్ మాట్లాడుతూ ఎవరు క్లబ్ లోకి వెళ్తారో ఎవరు కోడిపందాలు నిర్వహిస్తారో ప్రజలకు తెలుసని, ఇసుక మట్టి మాఫియాకు మీ నాయకుడు కేరాఫ్ అడ్రస్ అని , తోట రాంజీ పుట్టిన దగ్గరనుంచి రాజకీయంలో పెరిగాడని , తన తండ్రి కుటుంబం తన తల్లి కుటుంబం రాజకీయాల్లో ఉన్నారని ఎద్దేవా పలికారు. ఇకనుంచి అయినా ఇలాంటి మానుకొని ప్రజల సమస్యలు తీర్చే విధంగా పనిచేయాలని, ప్రశాంత రాజకీయ వాతావరణంలో నడుద్దామని ఆయన తెలిపారు. తమ యువ నాయకుడు తోటరాంజీని అనడానికి మీరు ఎవరూ సరిపోరని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ ప్రెసిడెంట్ కాపువరపు ప్రసాద్ , రామకుర్తి మూర్తి, కరుటూరి వీర్రాజు, గుర్రం మహాలక్ష్మి అబ్బు, సప్ప రఘునాథ్, కాపవరపు రమణ, వరుపుల సూరిబాబు, నకిరెడ్డి విష్ణు, మేడిశెట్టి సింహాచలం, నకిరెడ్డి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా వై.వి.వి.ఎన్. కుమార్



**రావులపాలెం, మేజర్ న్యూస్** : రావులపాలెం ఆర్టీసీ డిపో నూతన మేనేజర్‌గా వై.వి.వి.ఎన్. కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ రావులపాలెం డిపోకు బదిలీపై వచ్చారు. రావులపాలెం డిపోలో ఇప్పటివరకు డిపో మేనేజర్‌గా పనిచేసిన జీ.జీ.వి.రమణ తుని డిపోకు బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా రావులపాలెం సిబ్బంది కుమార్‌కు అభినందనలు తెలియజేశారు.

# జాతీయస్థాయి సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో పెరవలి సెంటర్లో సమ్మె



**పెరవలి,మేజర్‌న్యూస్** : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని కోరుతూ జాతీయ స్థాయిలో జరుగుతున్న సమ్మెలో భాగంగా జూలై 9వ తేదీ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో పెరవలి జాతీయ రహదారి సెంటర్ లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జువ్వల రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక కార్మిక చట్టాలను రద్దుచేసి వాటిస్థానంలో పెట్టుబడిదారులకు వీలుగా లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వంకాలరాస్తుందని తక్షణం లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోకపోతే కార్మికుల యొక్క ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ చట్టాల వల్ల 8 గంటల పని విధానం తొలగించి 12 గంటల పనిని విధానాన్ని తీసుకువచ్చే ప్రమాదం ఉంది అన్నారు. అనేకమంది కార్మికులు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న హక్కులను నేడు బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తుందని తక్షణం కార్మికులకు హాని కలిగించే చట్టాలను వెనక్కి తీసుకోవాలని లేకుంటే మరింత పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో కార్మిక సంఘాల ధర్నా




**-సిఐటియు ఆధ్వర్యంలో రాస్తా రోకో, సార్వత్రిక సమ్మె**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో కార్మిక సంఘాలు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం స్థానిక సిఐటియు ఆధ్వర్యంలో వివిధకార్మిక సంఘాల నేతలు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అల్లూరు జంక్షన్ వరకు భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. జాతీయ రహదారి పై అరగంట పాటు రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఏ టి యు, గిరిజన సంఘం నాయకులు పుట్టా రామరాజు, సింగిరెడ్డి అచ్చారావు, కొండ్ల సూరిబాబు, జగన్నాథం, తాటి తూరి శ్రీనివాస్,వెంకటలక్ష్మి తదితరులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలునాలుగు రకాల లేబర్ కోడ్ విధానాన్ని రద్దుపరిచి కార్మికులకు కనీసం నెలకు 26,000 వేతనం ఇవ్వాలని, రైతులు పండించే అన్ని రకాల పంటలకు గిట్టు బాటు ధర చట్టం చేయాలని, పెట్రోల్ డీజిల్ ధర తగ్గించాలని, కౌలు రైతులకు ప్రభుత్వమే రుణాల మంజూరు చేయాలని, ఉపాధి హామీ పని దినాలు 200 రోజులు చేయాలని, పట్టణాల్లో ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టాలని, అత్యవసర మందులు, వైద్య పరికరాలపై జిఎస్టి తొలగించాలని, వేల కోట్లు సంపద కలిగిన సంపన్నులకు పన్ను విధించాలని, రాష్ట్ర క్యాబినెట్ పని గంటలు పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించాలని, విశాఖ ఉక్కుతో సహా ప్రభుత్వరంగా సంస్థలు ప్రవేటికరణ ఆపాలని, అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్స్ వర్కర్స్, వెలుగు వివో, ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తదితర డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్స్, ఆటో, భవన నిర్మాణ, హమాలి తదితర సంఘాల నాయకులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక సిఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించారు.

# లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ కార్మిక సంఘాలు సమ్మె




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ( సిఐటియు) మండల కమిటీ ఆధ్వర్యంలో సామర్లకోటలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు బాలం శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాల లో అనేక కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో పెట్టుబడిదారులకు వీలుగా ఉండే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ వారి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను బిజెపి కాలరాస్తుందని తక్షణం లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోకపోతే కార్మికుల యొక్క ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ లేబర్ కోడ్ ల వల్ల యూనియన్ పెట్టుకుని హక్కు ఉండదని 8 గంటల పని విధానం తొలగించి 12 గంటల పనిని విధానాన్ని తీసుకువస్తారని అన్నారు. అనేకమంది కార్మికులు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న హక్కులను నేడు బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తుందని తక్షణం కార్మికులకు హాని కలిగించే చట్టాలను వెనక్కి తీసుకోవాలని లేకుంటే మరింత పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమ్మెకు యుటిఎఫ్ జిల్లా నాయకులు వర్మ , పి గిరిధర్ గోపాలరావు మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేవరేజెస్ హమాలీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి కొండలరావు, అధ్యక్ష కార్యదర్శులు వి అప్పలరాజు, అమలకంటి సోమేశ్, అంగన్వాడి ప్రాజక్ట్ కార్యదర్శి వి ఎస్తేర్ రాణి, కోశాధికారి నాగమణి, ఆశ వర్కర్స్ నాయకులు గ్రేస్, సత్య సుందరి, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు ప్రసాద్, లోవ, శివ బాబురావు, సీఐటీయూ మండల ఉపాధ్యక్షులు కరణం ప్రసాదరావు, నాయకులు ఎస్ కే ఫాతిమా,బాలం సత్తిబాబు,కరణం గోవిందరాజు, బాలం హరిబాబు, చల్లా మహేష్, ఐద్వా నాయకురాలు కే వరలక్ష్మి, అమళావతి, బాలం లక్ష్మి,రిటైర్డ్ పెన్షనర్ల యూనియన్, దుప్పట్ల వర్తక సంఘం, డివైఎఫ్ఐ తదితర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం రైతులకు శుభవార్త

**-24 గంటల్లో నిడదవోలు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ**

**-రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**




**నిడదవోలు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రైతులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించిందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కేంద్ర ప్రభుత్వంతో చర్చించిన అనంతరం ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లకు గాను రూ.672 కోట్ల విడుదలకు అంగీకరించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా 30,988 మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అదే సందర్భంలో నిడదవోలు నియోజకవర్గంలోని ధాన్యం బకాయిల రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. తొలకరి ప్రారంభమైన నేపథ్యంలో వ్యవసాయ పనులకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కేంద్రంతో మాట్లాడి రైతుల ఖాతాల్లో డబ్బుల జమకు చర్యలు తీసుకున్నారని, ఈ అంశం కేబినెట్ దృష్టికి వచ్చిందని మంత్రి దుర్గేష్ తెలిపారు.ఇప్పటివరకు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేస్తోందని మంత్రి చెప్పారు.ప్రభుత్వానికి, రైతాంగానికి మధ్య వ్యవసాయ శాఖ అధికారులు వారధులుగా ఉండి, రైతాంగం సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా సూచించారు. అన్నదాత సుఖీభవ, ప్రకృతి వ్యవసాయం, రైతులకు వడ్డీ లేని రుణాలు, వ్యవసాయ యాంత్రీకరణ, డిజిటల్ వ్యవసాయం, విత్తనాల రాయితీ, ఎరువుల సరఫరా, పంటల బీమా, కనీస మద్దతు ధర వంటి వాటితో రైతన్నలకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. అంతేగాక గత ప్రభుత్వం రైతులను దుర్మార్గంగా మోసం చేసి సుమారు రూ.1674 కోట్ల ధాన్యం డబ్బులు బకాయి పెడితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిందని మంత్రి కందుల దుర్గేష్ గుర్తుచేశారు.

## జెఎన్టీయు నుంచి పెనుమర్తి బుజ్జిబాబుకి పిహెచ్‌డి ప్రదానం




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విజయనగరం గురజాడలోని జేఎన్టీయూ నుంచి పీహెచ్డీ పూర్తి చేసిన పెనుమర్తి బుచ్చిబాబుకు జేఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు రిజిస్ట్రర్ ప్రొఫెసర్ జయసుమ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విశ్వవిద్యాలయం నుంచి అన్ని అకాడమిక్ పరిశోధన ప్రమాణాలను బుజ్జిబాబు విజయవంతంగా పూర్తి చేశాడని ఆమె తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పేరా రామచంద్రపురం గ్రామానికి చెందిన పెనుమర్తి బుజ్జిబాబు సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సుదీర్ఘ కాలం పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఉన్నత విద్యలో భాగంగా జేఎన్టీయూ విజయనగరం నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ భాగంలో పెర్ఫార్మన్స్ వేల్యూషన్ ఆఫ్ డిజిటల్ ఐఐఆర్ ఫిల్టర్ ఫర్ లో పవర్ అప్లికేషన్ అంశంపై పరిశోధన చేసి పీహెచ్డీ పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఈ పరిశోధనాను అంతర్గత, బాహ్య పరిశీలకుల నుంచి ప్రశంసలు లభించాయన్నారు. బుజ్జి బాబు చేసిన పరిశోధన ఫలితాలు సంబంధిత రంగాల్లో నూతన ఒరవడిని చూపగలదని కొనియాడారు. బుజ్జిబాబు పీహెచ్డీ డాక్టరేట్ సంపాదించడంతో ఆయనకు మందపల్లి సత్తిబాబు, రెడ్డయ్య, రమేష్, తేజ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

# రుడ మాస్టర్ ప్లాన్ సిద్ధం..

**-ప్రతిపాదనలపై అభిప్రాయాలు ఆహ్వానం**

**-వీసీ ఇచ్చిన రాయుడు**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్‌అథారిటీ (రూడా) పరిధిలోని యుఎల్‌బిల యొక్క జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్‌ను యోచిత స్థల ప్రణాళికల ప్రకారం సిద్ధం చేయాలని నిర్ణయించడం జరిగిందని, ఈ మేరకు ప్రాథమిక ముసాయిదా మాస్టర్ ప్లాన్‌ను M/s.Sky Group & Niketan Consultants వారు రూపొందించినట్లు రూడా వైస్ చైర్మన్ మరియు జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మాస్టర్ ప్లాన్ ప్రణాళికపై రెవెన్యూ, పురపాలక,పట్టణ ప్రణాళిక, రవాణా,ాఔణ, పర్యావరణ శాఖలతోపాటు ప్రజాప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు ఇవ్వవచ్చునని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం మాస్టర్ ప్లాన్ ముసాయిదాను రూడా కార్యాలయం, తూర్పుగోదావరిజిల్లా కలెక్టరేట్, రాజ మహేంద్రవరం మునిసిపల్ కార్యాలయం, మరియు పరిధిలోని సంబంధిత ఖుదీ కార్యాలయాల్లో ఉంచారు.అదేవిధంగా http://ruda.ap.gov.in వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అభిప్రాయాలు, సూచనలు 30 రోజుల వ్యవధిలోగా స్వీకరించనున్నట్లు, ప్రజలు తమ అభిప్రాయాలను క్రింద ఉన్న ఈమెయిల్స్‌కు పంపవచ్చు. vc.ruda2021@gmail.com, nidvol_05027@yahoo.co.inలకు లేదా లిఖిత పూర్వకంగా రూరల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రూడా) కార్యాలయానికి పంపవచ్చు అని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో ఉత్తమ మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు ఈప్రక్రియ చేపట్టినట్టు అధికార ప్రతినిధులు తెలిపారు.